తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
16 ఏప్రిల్ 2026
పేజీలు : 8



## భద్రాద్రి అభివృద్ధిపై మంత్రి పొంగులేటి
# స్పెషల్ ఫోకస్!

- భద్రాచలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి
- భద్రాద్రి ఆలయ విస్తరణ పనులు పరిశీలన

**భద్రాచలం ఏప్రిల్ 15 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి పనులను బుధవారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. అందులో భాగంగా మాడవీధుల విస్తరణ పనులు చుట్టుపక్కల ప్రాంతా లను పరిశీలించారు. సందర్భంగా అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. గత నెల జరిగిన శ్రీరామ నవమికి శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా 2లో





## భద్రాద్రి రామాలయ హుండీ లెక్కింపు

**భద్రాచలం ఏప్రిల్ 15 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు బుధవారం జరిగింది. దేవస్థానానికి ఒకటి 56, 91, 971 రూపాయల ఆదాయం లభించినట్లు దేవస్థానం ఈవో దామోదర్ రావు పేర్కొన్నారు. బంగారం-71 గ్రాములు, వెండి- 1. 280 కేజీలు, యు ఎస్ డాలర్స్ 34, కెనరా డాలర్ ఒకటి, మలేషియా రింగ్ట్స్ 196, యు ఏ ఈ దినహమ్స్ 100, సింగపూర్ 27, ఇంగ్లాండ్ 80, సౌదీ అరేబియన్ 50, ఆస్ట్రేలియా 50 డాలర్లు హుండీ లెక్కింపు ద్వారా వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రావణ్ కుమార్, కత్తి శ్రీను, శ్రీనివాసరెడ్డి, ఆలయ ఉద్యోగులు, సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## గార్ల చెరువు అక్రమ రిజిస్ట్రేషన్ల పర్వం
# తప్పు చేసిన అధికారులపై చర్యలేవి?

- రికార్డులు డిలీట్ చేసి చేతులు దులుపుకున్న రెవెన్యూ యంత్రాంగం
- అప్పటి, ఇప్పటి తహశీల్దార్లతో పాటు డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ, సర్వేయర్ల పాత్రపై బాధితుల ఆగ్రహం

**మాడుగులపల్లి, ఏప్రిల్ 15 (జనంసాక్షి):**
మండలంలోని చెరువుపల్లి గ్రామంలో గల గార్ల చెరువు భూముల వ్యవహారం రెవెన్యూ అధికారుల తీరును ఎండగడుతోంది చెరువు శిఖం భూములను నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్లు చేసిన అధికారులు, ఇప్పుడు ఆ తప్పును కప్పిపుచ్చుకునేందుకు రికార్డులను డిలీట్ చేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. అయితే,తప్పు జరిగిందని ఒప్పుకొని రికార్డులు తొలగించినప్పుడు, ఆ తప్పుకు కారణమైన అధికారులపై చర్యలు ఎందుకు లేవు? అని బాధితులు నిలదీస్తున్నారు.

**వ్యవస్థీకృత కుంభకోణం అధికారులందరిదీ బాధ్యతే!**
ఈ భూ కుంభకోణంలో క్షేత్రస్థాయి సిబ్బంది నుండి మిగతా 2లో




## ప్రెస్ క్లబ్ భవన నిర్మాణమే ప్రధాన అజెండాగా పని చేస్తాం
సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం సంపూర్ణం
పూర్తి కార్యవర్గాన్ని ప్రకటించిన పేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వజ్జె వీరయ్యయాదవ్
వార్తా లోపలి పేజీలో

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రణాళిక మండల స్థాయి
# సమావేశం విజయవంతం చేయాలి
40 గ్రామపంచాయతీ ల సర్పంచ్ ఉపసర్పంచ్ ల కు వార్డు మెంబర్లకు స్వచ్ఛంద యువజన సంఘాలకు ఆహ్వానం : ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 15 (జనంసాక్షి)**
తిరుమలాయపాలెం మండల కేంద్రం లో గురువారం నాడు జరిగే 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రేపు మండల స్థాయి సమావేశం ? ఏర్పాట్లు పూర్తి తిరుమలాయపాలెం ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ తెలిపారు.ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా ఈ సమావేశంలో 99 రోజుల ప్రణాళిక అమలు విధానం, గ్రామపంచాయతీల్లో గత రెండు నెలలుగా కొనసాగుతున్న పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించనున్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించబడుతోంది.మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు రాజకీయ నాయకులు తప్పనిసరిగా హాజరుకావాలని షేక్ సిలార్ సాహెబ్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం ద్వారా గ్రామస్థాయిలో ప్రజా పాలనను మరింత బలోపేతం చేసి, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు
## జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

**అశ్వరావుపేట ఏప్రిల్15,(జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు "అరైవ్ ఎలైవ్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ శ్రీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మున్సిపల్ పాలకమండలి సభ్యులు, అధికారులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యవసరమని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదని స్పష్టం చేశారు. కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. జిల్లా



ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ, "అరైవ్ ఎలైవ్" కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించడం అని తెలిపారు. ముఖ్యంగా యువతలో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంపొందించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. చిన్న చిన్న నిర్లక్ష్యాలు కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరిస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాకారులచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు పాఠశాల స్థాయిలో వక్తృత్వ పోటీలు నిర్వహించగా, అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఎస్పీ రోహిత్ రాజ్, మున్సిపల్ చైర్మన్ శశికళ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.అనంతరం రోడ్లపై హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు

# భద్రాద్రి అభివృద్ధిపై మంత్రి పొంగులేటి స్పెషల్ ఫోకస్!

శంకుస్థాపన చేసిన ఆలయ విస్తరణ పనులను పరిశీలించేందుకు గాను బుధవారం రాత్రి భద్రాచలంలో పలు ప్రాంతాలలో పర్యటించి పరిశీలించారు. తొలి విడత పనుల విస్తరణలో ఏమి చేస్తాము ఏమి చేయబోతున్నాము అనేదానిపై జిల్లా యంత్రాంగతో సమీక్షించారు. ఈనెల 26న జీర్ణోదరణకు అనుజ్ఞ తీసుకోనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన తాత్కాలిక ప్రత్యామ్నాయ పనులను పరిశీలించారు. అవసరమైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తెల్లం వెంకటరావు, పాయం వెంకటేశ్వర్లు, ఆలయ ఈవో కే దామోదర్ రావు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# వెంటనే ప్రారంభించాలి

### సర్పంచ్ గాడుదుల లింగరాజు యాదవ్

**నూతనకల్ ఏప్రిల్ 15 (జనంసాక్షి)**

రైతులు కోసిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామ సర్పంచ్ గాడుదుల లింగరాజు యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు బుధవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఐకెపి కేంద్రాన్ని సందర్శించి మాట్లాడుతూగ్రామంలో రైతులు ధాన్యం కోసి ఇప్పటికే 20 రోజులు గడిచినా ఇంకా కొన్ని కేంద్రాలను ప్రారంభం కాకపోవడం ఆందోళన కలిగిస్తోంది దీనివలన రైతులు తమ పంటను నిల్వ ఉంచుకోవడానికి సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యం నిల్వ ఉండడంతో నష్టపోయే ప్రమాదం ఉంది అధికారులు ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలి అని కోరారు అలాగే ఆలస్యం వల్ల ధాన్యం నాణ్యత తగ్గే అవకాశం ఉందని రైతుల ఆర్థిక పరిస్థితి దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వెంకన్న లక్ష్మయ్య అనిల్ సందీప్ లింగన్న అంజయ్య వెంకన్న బిక్షం మహేందర్ రాజయ్య వెంకన్న శ్రీనివాస్ రెడ్డి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

### మిషన్ భగీరథ మంచి నీరు సద్వినియోగం చేసుకోవాలి

### గ్రామ సర్పంచ్ గుగులోతు స్వాతి భాస్కర్

**తుంగతుర్తి ఏప్రిల్ 16 (జనం సాక్షి)**

మిషన్ భగీరథ ద్వారా వస్తున్న మంచినీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ గుగులోతు స్వాతి భాస్కర్ అన్నారు, బుధవారం మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామ పంచాయతీ లో మిషన్ భగీరథ అధికారుల ఆధ్వర్యంలో జల్ మహోత్సవ ర్యాలీ లో ఆమె పాల్గొని మాట్లాడారు, మిషన్ భగీరథ ద్వారా వస్తున్న నీరు స్వచ్ఛమైనదని అట్టి నీటిని దుబారా చేయ వద్దని ఆమె కోరారు ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు మంచినీటిని అందిస్తున్నట్లు ఆమె తెలిపారు అనంతరం ప్రజలకు బోరు నీళ్లు, మిషన్ భగీరథ నీళ్లు, ఆర్వో వాటర్ పై టెస్టింగ్ చేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ శ్రీనివాసరావు, డీఈ రమేష్, ఏఈలు చిన్నినాయక్, అశోక్, పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, ఉప సర్పంచ్ సుశీల, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గార్ల చెరువు అక్రమ రిజిస్ట్రేషన్ల పర్వం తప్పు చేసిన అధికారులపై చర్యలేవి?

మండల స్థాయి అధికారుల వరకు అందరి ప్రమేయం ఉన్నట్లు స్పష్టమైన ఆధారాలు కనిపిస్తున్నాయి.అప్పటి తహశీల్దార్ హయాంలో మొదలైన ఈ అక్రమ రిజిస్ట్రేషన్ల పర్వం, ప్రస్తుత తహశీల్దార్ వరకు నిరాటంకంగా కొనసాగడం గమనార్హం.

తప్పుడు నివేదికలు చెరువు భూమి అని తెలిసి కూడా డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ లు తప్పుడు క్షేత్రస్థాయి నివేదికలు ఇవ్వడం వెనుక భారీగా చేతులు మారినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

సర్వేయర్ హస్తం సర్వే నంబర్ల మార్పిడిలోనూ, హద్దుల నిర్ధారణలోనూ సర్వేయర్ కీలక పాత్ర పోషించి, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడంలో సహకరించినట్లు బాధితులు పేర్కొంటున్నారు.

**నట్టేట మునిగిన బాధితులు**

తమ వద్ద పెద్ద మొత్తంలో సొమ్ము వసూలు చేసి, అక్రమ మార్గంలో రిజిస్ట్రేషన్లు చేసి ఇప్పుడు వాటిని డిలీట్ చేయడంతో బాధితులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.అధికారులే కదా చేస్తున్నారని నమ్మి లక్షలాది రూపాయలు చెల్లించాం ఇప్పుడు భూమి లేదు,మా డబ్బులు తిరిగి రావు మరి మమ్మల్ని ముంచిన అధికారులపై చర్యలు ఏవి? అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**కలెక్టర్ గారు స్పందించాలి!**

ప్రభుత్వ భూమిని అడ్డగోలుగా రిజిస్ట్రేషన్ చేసిన ఈ అధికారుల బృందంపై కేవలం అంతర్గత విచారణలు సరిపోవని, తక్షణమే అందరినీ సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి, బాధ్యులైన తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ సర్వేయర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని చెరువుపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**తుంగతుర్తి ఏప్రిల్ 16 (జనం సాక్షి)**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలైన సీఓఈ, రెగ్యులర్ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ లో చేరేందుకు ప్రవేశ పరీక్ష కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తుంగతుర్తి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ సంధ్యారాణి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అర్హులైన విద్యార్థులు ఈనెల 25 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు www.rjcet.telangana.gov.in లేదా www.tgswreis. telangana. gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మే 15న ఉదయం 10 గంటలకు నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు..

# పెద్దబావి (చాకంపల్లి) లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### ప్రారంభించిన సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు





**మోటకొండూరు, ఏప్రిల్ 15(జనంసాక్షి):** మండలంలోని పెద్దబావి (చాకంపల్లి) గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆలేరు వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెద్దబావి చాకంపల్లి గ్రామ సర్పంచ్ వేల్పుల రజిత శ్రీరాములు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మోటకొండూర్ మండల ఎమ్మార్వో రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పిఏసిఎస్ తాజా మాజీ అధ్యక్షులు మొగులగాని మల్లేష్ ,ఉప సర్పంచ్ చేపూరి అంజిరెడ్డి,వార్డు మెంబర్లు వాకిటి మల్లారెడ్డి,జల్తారు రాజు, బండ రజిని,వేల్పుల నాగరాణి, సాపిడి నవ్య, అర్ ఐ లు ఆసిఫ్, రామారావు ఏపీఎం ఆనంద్,జిపిఓ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సాపిడి ఉపేందర్ , బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క నాగిరెడ్డి ,పెద్దబావి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మాధవ రెడ్డి , రైతులు మరియు పిఏసిఎస్ ఆలేరు కార్యదర్శి ఇందూరి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు

హెల్మెట్లు పంపిణీ చేసి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజలు కలిసి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, జూపల్లి ప్రమోద్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్సై యాయంతి రాజు, అదనపు ఎస్ఐ అఖిల, ఎంపీడీవో అప్పారావు, మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచులు, అంగన్వాడి కార్యకర్తలు, వివోఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్.కే.ఎస్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

### సర్టిఫికెట్లు అందజేసిన డైరెక్టర్ సురేష్, ప్రిన్సిపాల్ అనిత కుమారి




**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 15 (జనంసాక్షి):**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఎస్.కే.ఎస్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రస్తుత విద్యా సంవత్సరాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థుల కోసం పాఠశాల యాజమాన్యం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా విద్యార్థులందరూ సాంప్రదాయక గ్రాడ్యుయేషన్ డ్రెస్సులు, టోపీలు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

తమ విద్యా దశలో ఒక మెట్టుపైకి ఎక్కిన ఆనందంలో చిన్నారులు అచ్చం పట్టభద్రుల్లా మెరిసిపోతూ సందడి చేశారు. ఈ వేడుకలో పాఠశాల ప్రిన్సిపాల్ అనిత కుమారి మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో ప్రాథమిక విద్య అనేది అత్యంత కీలకమైన దశ అని పిల్లలు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతోనే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులని, వారి విద్యా వికాసానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ యేకుల సురేష్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని విద్యార్థులు చిన్నతనం నుండే గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠశాల యాజమాన్య బృందం సర్టిఫికెట్లను అందజేసి వారిని అభినందించారు. ఈ వేడుకలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల ప్రతిభను చూసి మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్ని, మనిషా, కళ్యాణి, ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.

## కేంద్రీయ విద్యాలయం నల్గొండలో 100% ఫలితాలు





**నల్లగొండ ప్రతినిధి, ఏప్రిల్ 15,జనంసాక్షి:** ఈ రోజు ప్రకటించిన సిబిఎస్ఇ అఖాఇ 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో కేంద్రీయ విద్యాలయం నల్గొండ శాతం వందకు వంద ఉత్తీర్ణతను సాధించింది. మొత్తం 68 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై అందరూ ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ జి. శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాలయ నిర్వహణ సిబ్బంది మరియు తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు.పరీక్షల్లో చింతపల్లి అభిరామ్ 490/500 మార్కులతో 98 శాతం సాధించి అత్యుత్తమ ఫలితాన్ని నమోదు చేశాడు. బురుగు అనిరుధ్, ఆయుష్ ఇద్దరూ 483/500 మార్కులతో 96.6 శాతం సాధించి మెరిసారు.ఇక 11వ తరగతి ప్రవేశాల కోసం ఈ నెల 16వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

## అంగడి బజార్‌లో వ్యభిచార గృహంపై దాడి

**- పోలీసుల అదుపులో నలుగురు - రిమాండ్ కు తరలింపు**

**హాలియా, ఏప్రిల్ 15 జనంసాక్షి:** హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలోని అంగడి బజార్ ప్రాంతంలో వ్యభిచారం జరుగుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసు బృందం దాడి నిర్వహించి నలుగురిని అదుపులోకి తీసుకుంది.

ఎస్.ఐ. ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన దాడిలో ఒక గదిలో మహిళ, పురుషుడు వ్యభిచారం చేస్తుండగా పట్టుబడగా, మరో గదిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. వారిని విచారించగా, డబ్బులు వసూలు చేసి ఈ అక్రమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు వెల్లడైంది. అదే రోజు ఒక వ్యక్తి నుండి రూ.1000 తీసుకుని వ్యభిచారం నిర్వహిస్తున్న సమయంలో వారిని పట్టుకున్నారు.

ఈ సందర్భంగా వారి వద్ద నుండి మూడు మొబైల్ ఫోన్లు, రూ.1000 నగదు స్వాధీనం చేసుకుని పంచాయితీదారుల సమక్షంలో స్వాధీనం చేశారు.ఈ ఘటనపై అనైతిక రవాణా నిరోధక చట్టం, 1956 ప్రకారం సంబంధిత సెక్షన్లతో పాటు భారతీయ న్యాయ సంహిత, 2023 ప్రకారం కేసు నమోదు చేశారు. అరెస్టు చేసిన వారిని హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. సతీష్ రెడ్డి రిమాండ్‌కు తరలించారు.ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

## మాడుగులపల్లిలో ఘనంగా అరైవ్ అలైవ్ హైవేపై విద్యార్థుల ప్రతిజ్ఞ

**రోడ్డు భద్రతపై కస్తూరిబా విద్యార్థులతో భారీ ర్యాలీ**

**అవగాహన కల్పించిన ఎస్సై కృష్ణయ్య, తహశీల్దార్ సరోజ పావని**

**మాడుగులపల్లి, ఏప్రిల్ 15 ( జనంసాక్షి ):** ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా మాడుగులపల్లి మండల కేంద్రంలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య ఆధ్వర్యంలో స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థులతో కలిసి పట్టణంలో భారీ అవగాహన ర్యాలీ చేపట్టారు ఈ సందర్భంగా విద్యార్థులు నార్కెట్‌పల్లి - అద్దంకి హైవేపై రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు అనంతరం ఎస్సై కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని కోరారు తహశీల్దార్ సరోజ పావని మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కత్తుల సైదులు, గిరిధర్ శ్యామ్, జీపీఓ పెద్దమాం శ్రీనివాస్, కస్తూరిబా హాస్టల్ ఎస్ఓ సునీత, పోలీస్ సిబ్బంది,పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.






## సీబీఎస్ఈ 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ఎస్వీయం విద్యార్థుల ప్రభంజనం

**ఖమ్మం, (జనంసాక్షి) :** సీబీఎస్ఈ బోర్డు ప్రకటించిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో ఖమ్మంలోని శ్రీనివాస్ నగర్ లోని ఎస్ వి ఎం సెంట్రల్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని పాఠశాల డైరెక్టర్ శ్రీ కొండ శ్రీధర్ రావు తెలిపారు. పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదలతో ఈ ఏడాది కూడా 100% ఉత్తీర్ణత సాధించి పాఠశాల తన రికార్డును నిలబెట్టుకుంది.పాఠశాలకు చెందిన వగదాని ఐశ్వర్య 600 మార్కులకు గాను 543 మార్కులు, ధారా ధన్యత 533 మార్కులు, మానసవీణ 519 మార్కులు,వరుని రెడ్డి 487 మార్కులు, గీతిక 485 మార్కులు, పూజిత రెడ్డి 483 మార్కులతో పాటు మిగతా విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఉమా కిషోర్, ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణ ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణ వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. విజయం సాధించిన విద్యార్థులకు, వారికి సహకరించిన తల్లిదండ్రులకు పాఠశాల తరపున ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లాలోని చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఏప్రిల్16నుండి మే 13 వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు

**భువనగిరి, ఏప్రిల్ 15 (జనంసాక్షి)** జిల్లాలోని చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఏప్రిల్ 16 నుండి మే 13 వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 10,323 మంది చేనేత కార్మికులు నివసిస్తున్నారని ఆయా మండలాలు, గ్రామాలలో ఈ నెల 16వ తేదీ నుండి ఆరోగ్య శిబిరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ ఆరోగ్య శిబిరాలలో ప్రభుత్వ వైద్యులు అయిన జనరల్ ఫిజీషియన్, ఆప్తమాలజిస్ట్ (కంటి వైద్యుడు), ఆర్థోపెడిషియన్ (ఎముకల వైద్యుడు) పాల్గొని చేనేత కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేయబడును.ఈ శిబిరాలలో చేనేత కార్మికులకు రక్తపోటు పరీక్షలు, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు, ఎముకల సమస్యల నిర్ధారణతో పాటు వివిధ దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించబడును. వ్యాధుల తీవ్రతను బట్టి రిఫరల్ హాస్పటల్ తీసుకొని వెళ్లడం జరుగుతుందని తెలిపారు .

**శిబిరాల సమయం & తేది**

ప్రతి రోజు ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఉంటుందని తెలిపారు.

ఆరోగ్య శిబిరాల తేదీలు మరియు ప్రదేశాలు అందుబాటులో ఉంటాయని అన్నారు.

16-04-2026 -ఆలేరు మండలం, గౌడ సంఘం మందిరం
17-04-2026 -ఆత్మకూరు మండలం, పిహెచ్‌సీ పిహెచ్‌సీ ఆత్మకూరు
18-04-2026 -యుపిహెచ్‌సీ భువనగిరి
20-04-2026 -నుండి 23-04-2026 వరకు - చౌటుప్పల్, కొయ్యలగూడెం, కుంట్లగూడెం ప్రాంతాలు
24-04-2026 - పిహెచ్‌సీ మోటకొండూరు
25-04-2026 - పిహెచ్‌సీ మోత్కూర్
27-04-2026 నుండి 02-05-2026 వరకు - పోచంపల్లి సొసైటీ డైయింగ్ హౌస్
04-05-2026 - పిహెచ్‌సీ రాజాపేట
05-05-2026 & 06-05-2026 - సీహెచ్‌సీ రామన్నపేట
07-05-2026 - పిహెచ్‌సీ వలిగొండ
08-05-2026 - పిహెచ్‌సీ యాదగిరిగుట్ట
11-05-2026 - పిహెచ్‌సీ గుండాల
12-05-2026 - పిహెచ్‌సీ నారాయణపూర్
13-05-2026 - పుట్టపాక క్లస్టర్ బిల్డింగ్

కావున జిల్లాలోని చేనేత కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరడమైనది.

## నేడు మండల సభ సమావేశం

**నేరేడుచర్ల (జనంసాక్షి) :** 99 రోజుల ప్రజా పాలన?ప్రగతి ప్రణాళికలో భాగంగా 16 తేదీన గురువారం ఉదయం 9.00 గంటలకు నేరేడుచర్ల మున్సిపల్ టౌన్ హాల్ నందు మండల స్థాయి సభ నిర్వహించబడునని ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ హోదాలలో ఉన్న అందరూ ప్రజా ప్రతినిధులు,మండల స్థాయి అధికారులు, మండల ప్రజలు హాజరుకావాల్సిందిగా ఎంపిడిఓ ప్రకటనలో తెలిపారు.

## జువారీ సిమెంట్ ప్లాంట్‌లో ఘనంగా అగ్ని భద్రతా వారోత్సవాలు




**చింతలపాలెం(జనంసాక్షి)** సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం,దొండపాడు గ్రామం లోని జువారీ సిమెంట్ ప్లాంట్ లో అగ్ని భద్రతా వారోత్సవాలు ప్లాంట్ హెడ్ జి.యన్.బి రావు ప్రారంభించారు. ప్లాంట్ హెడ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు అగ్ని భద్రతపై అవగాహన పెంచుకోవాలని,అలాగే ప్లాంట్ సెక్యూరిటీ బృందం అందిస్తున్న సేవలను అభినందించారు. అగ్ని నివారణ మరియు నియంత్రణ చర్యల్లో కేవలం ప్లాంట్,కాలనీ మాత్రమే కాకుండా సమీప గ్రామాల్లో కూడా అంకితభావంతో పనిచేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ప్లాంట్ భద్రతా అధికారి జి కిషోర్,సెక్యూరిటీ అధికారి డి కుమార స్వామి, కార్మికులు,ఉద్యోగులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.ఉత్తమ ప్రతిభ చూపిన ఫైర్ గార్డ్స్ కి ప్లాంట్ హెడ్ గారు బహుమతులు అందజేశారు.



## ట్రాఫిక్ నిబంధనలను బాధ్యతగా పాటించాలి

**సీఐ మన్మథ కుమార్**

**చౌటుప్పల్, ఏప్రిల్ 15(జనం సాక్షి)** ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారానే విలువైన ప్రాణాలను కాపాడుకోగలమని సీఐ మన్మథ కుమార్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మన్మథ కుమార్, ట్రాఫిక్ సీఐ విజయ్ మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్, కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరని స్పష్టం చేశారు.విద్యార్థులు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకోవడమే కాకుండా, తమ కుటుంబ సభ్యులను కూడా నిబంధనలు పాటించేలా చైతన్యవంతులను చేయాలని తెలిపారు. శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ..వేగం కన్నా ప్రాణం మిన్న" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు, పోలీసులు, ఉపాధ్యాయులతో కలిసి పట్టణంలో ట్రాఫిక్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజలకు రహదారి భద్రతపై సందేశాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు ఉపేందర్ రెడ్డి, సైదిరెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత బన్స్, అకడమిక్ డీన్ శ్రీ దుర్గా ప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.

# మన జీవితం.. మన రక్షణ

❑ మణుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అరైవ్ అలైవ్..
❑ ఒకరి నిర్లక్ష్యం ఎంతో మంది ప్రాణాలకు ముప్పు..
❑ రహదారి పక్కన రోడ్డు భద్రత సూచిక బోర్డు ఏర్పాటు..










**మణుగూరు, ఏప్రిల్ 15 (జనంసాక్షి):** మణుగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కో ఎడ్యుకేషన్ లో ప్రజా పాలన, ప్రజా ప్రణాళిక ,లో భాగంగా అరైవ్, అలైవ్ కార్యక్రమం. నిర్వహించారు. కార్యక్రమంలో అతిథులుగా ఆర్టీవో వెంకట పుల్లయ్య,సిఐ నాగబాబు, ఏరియా హాస్పటల్ సూపరింటెండెంట్ గౌరీ ప్రసాద్, , ఎంఈఓ స్వర్ణ జ్యోతి, ఎస్ఐ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మన జీవితం... మన.. రక్షణ ఒకవ్యక్తి తన కుటుంబం కోసం ప్రయాణం చేస్తే ఆ కుటుంబమే కాకుండా ఇతర వ్యక్తుల కుటుంబాలు కూడా ఆనందం తోనే జీవిస్తారనే సత్యాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఒకరి నిర్లక్ష్యం వల్ల తనతో పాటు ఇతరుల జీవితాలు చీకటిమయం చేస్తోంది.రహదారి ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఒకరి నిర్లక్ష్యం ఎంతో మంది ప్రాణాలకు ముప్పు ఇదే విషయాన్ని కొన్ని వేల సార్లు వాహనదారులకు చెప్పిన వారి అసమర్థత నిర్లక్ష్యంతో సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం లేదు నాకెందుకులే అనే ధోరణిలో ప్రయాణం చేస్తే ఎదుటి వ్యక్తులు ప్రమాదాలకు గురవుతున్నారు.

**ఆర్టీవో వెంకట పుల్లయ్య, మాట్లాడుతూ..**

వాహనాలు నడిపేటప్పుడు చాలా అప్రమత్తంగా ఉండాలి. కనురెప్ప పాటు లో ఎన్నో ప్రమాదాలు జరిగి జీవితాన్ని కోల్పోవచ్చు లేదా అంగవైకల్యంతో జీవితాంతం ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రోడ్డు భద్రత రక్షణ సూత్రాలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. సహజ మరణాల కంటే రహదారి మరణాలే ఎక్కువ జరుగుతున్నాయి. వాహనం నడిపేటప్పుడు చరవాణి ఉపయోగించటం, అతివేగం, ఓవర్ టేక్ చేయడం మద్యపానం సేవించి నడపడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒక్కరి వల్ల ఎన్నో కుటుంబాలు మానసిక ఇబ్బందులకు గురవుతున్నారు.

**రహదారుల్లో మౌలిక సదుపాయాలు కల్పన:**

- ప్రమాదాలు ఎక్కువగా జరిగే మలుపులు లేదా ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గుర్తించి, అక్కడ రోడ్డు వెడల్పు చేయడం లేదా డివైడర్లు ఏర్పాటు చేయడం.
- ప్రతి జంక్షన్ వద్ద స్పష్టమైన ట్రాఫిక్ సంకేతాలు, రేడియం స్టిక్కర్లు 'జీబ్రా క్రాసింగ్' మార్కింగ్‌లు ఏర్పాటు చేయాలి.
- హైవే లు గ్రామీణ రహదారులపై రాత్రి వేళల్లో తగినంత లైటింగ్ సౌకర్యం కల్పించాలి.
- రద్దీగా ఉండే ప్రాంతాల్లో 'ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు', 'అండర్ పాస్'లు నిర్మించాలి.
- ప్రతి వాహనానికి రెడ్ హెడ్ లైట్స్ వాడాలి. ఎల్ ఈ డి లైట్స్ తొలగించాలి.
- ప్రతి 50 కిలోమీటర్లు కు ఒక ట్రామా కేర్ సెంటర్, ప్రాథమిక చికిత్స కేంద్రం ఏర్పాటు చేయాలి.

**అనంతరం విద్యార్థుల చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు.**

ఈ కార్యక్రమంలో సిఐ పాటి నాగబాబు, ఆర్టీవో వెంకట పుల్లయ్య, ఏరియా హాస్పటల్ సూపరింటెండెంట్ గౌరీ ప్రసాద్, , ఎంఈఓ స్వర్ణ జ్యోతి, హెడ్ మా?స్టర్ నాగ శ్రీ , ఎస్సై శ్రావణ్ కుమార్, జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తమ విలువైన సమయాన్ని చదువుకే కేటాయించాలి



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** విద్యార్థులు తమ విలువైన సమయాన్ని చదువుకే కేటాయించాలని సోషల్ మీడియాకు బానిసలై భవిష్యత్తును పాడు చేసుకోవద్దని పట్టణ ఎస్సై బండి మోహన్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్య క్రమంలో భాగంగా బుధవారం హుజూర్ నగర్ లోని ఎండిఆర్ హైస్కూల్ లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజూర్ నగర్ ఎస్ఐ బండి మోహన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా విద్యార్థినీ, విద్యార్థులు సోషల్ మీడియా వాడకం విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. నేటి కాలంలో సాంకేతికత ఎంత ఉపయోగకరమో, అంతకంటే ఎక్కువ ప్రమాదకరంగా మారుతోందని, అపరిచిత వ్యక్తులతో సామాజిక మాధ్యమాల్లో పరిచయాలు పెంచుకోవడం వల్ల సైబర్ నేరాల బారిన పడే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాగే, సమాజాన్ని పట్టి పీడిస్తున్న డ్రగ్స్, గంజాయి వంటి వ్యసనాల వల్ల కలిగే అనర్థాలను ఎస్ఐ వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రయాణాల్లో రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రాణ రక్షణకు ఎంతో ముఖ్యమని, మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. పోలీసు శాఖ వారు పాఠశాలకు వచ్చి విద్యార్థులకు ఇలాంటి సామాజిక అంశాలపై అవగాహన కల్పించడం పట్ల ఎండిఆర్ పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్ రెడ్డి, ఏవో పింగిలి నర్సిరెడ్డి, స్కూల్ సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను పెంచాలి

### రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్




**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 15 (జనంసాక్షి):** వరి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే పెంచాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవనంలో తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షులు బిక్కసాని గంగాధర్ అధ్యక్షతన రైతు సంఘం పాలేరు డివిజన్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూవరి,మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను పెంచి పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వరికి బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే పెంచి ప్రభుత్వం కొనుగోలు చేసే 26 క్వింటాలను రద్దుచేసి,రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను వివరించారు. నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ సరిహద్దుల్లో 700 మంది రైతులు చనిపోతే మోడీకి కనికరం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు.రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సంఘం డివిజన్ కార్యదర్శి గుడవర్తి నాగేశ్వరావు మాట్లాడుతూ...రైతులు ను ఇబ్బంది పెట్టడమే కాంగ్రెస్ లక్ష్యమా అని ప్రశ్నించారు.రైతు ప్రభుత్వం,ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ అధికారం చేపట్టిన రెండున్నర ఏళ్ళల్లో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింద న్నారు.ఈ సమావేశంలో సీఐటీయూ డివిజన్ నాయకులు షేక్ బషీరుద్దీన్,రైతు సంఘం డివిజన్ నాయకులు మల్లెల సన్మతి రావు,రచ్చ నరసింహా రావు,తోట పెద్ద వెంకటరెడ్డి, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, ఉరడీ సుదర్శన్ రెడ్డి,తుళ్లూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ఎంపీడీవో




**వలిగొండ, ఏప్రిల్ 15 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని గాయత్రి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఐఐటి దినోత్సవం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రజా పరిషత్ అధికారి జలంధర్ రెడ్డి పాల్గొని.మాట్లాడుతూ ఒకప్పుడు ఐఐటి అనేది పట్టణాలకు టౌన్ లకు మాత్రమే పరిమితమై చాలా వ్యయంతో కూడుకున్న చదువు గా ఉండేది ఇప్పుడు దానిని మండల స్థాయికి తీసుకొచ్చిన ఘనత గాయత్రి పాఠశాలకు దక్కింది అని కొనియాడారు. రానున్న రోజుల్లో పోటీ ప్రపంచానికి తట్టుకొని నిలబడేటట్లు విద్యార్థులకు ఐఐటి ఎంతో సహాయ పడుతుందని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు ప్రతి సంవత్సరం ఐఐటి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఐఐటిని తీసుకువచ్చిన గాయత్రి పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా సీఎంఆర్ఎఫ్ సహాయం..



**కనగల్లు, ఏప్రిల్ 15 (జనంసాక్షి)** ముఖ్యమంత్రి సహాయ నిధులు నిరుపేద కుటుంబాలకుఆర్థిక భరోసానిస్తాయని తురకపల్లి గ్రామ సర్పంచ్ కటికనేని నళిని వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం గ్రామానికి బొడ్డు సైదమ్మ 60000 వేలు, భూతరాజు సైదమ్మ 45000 వేలు చెక్కులను సర్పంచ్ గ్రామ పార్టీ నాయకులతో కలిసి వారికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నళిని వెంకటేశ్వం రావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు ఆరోగ్యరీత్యా ఏ ఆసుపత్రికి వెళ్లిన ఆరోగ్యశ్రీ పథకం కిందికి రాణి జబ్బులకు మెరుగైన చికిత్స చేయించుకొని వాటికి సంబంధించిన బిల్లులను తెచ్చినట్లయితే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లి 60 శాతం మేర సీఎంఆర్ కింద సహాయము అందేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడికి న్యాయం చేయాలని దూరదృష్టితోనే పని చేస్తుందని ప్రజలు ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లమాదాస్ ప్రవీణ్, ఎక్స్ ఎంపిటీసీలు కే నాగరాజు, బైరు రఘు, మండల యూత్ అధ్యక్షులు కే పవన్ కళ్యాణ్, వార్డు సభ్యులు బైరు కిరణ్, ఆది మల్ల ముత్తమ్మ, నాయకులు కే శంకర్, గోపాల్, లింగయ్య, భాస్కరరావు, ఈ లింగయ్య, అంజయ్య, బి కొండల్, సోషల్ వారియర్ పగిళ్ల జాని తదితరులు ఉన్నారు.



# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయమూర్తికి ఘన వీడ్కోలు

**దమ్మపేట ఏప్రిల్ 15 (జనం సాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు జిల్లా న్యాయమూర్తి పదవీకాలం ముగియనున్న సందర్భంగా, దమ్మపేట బార్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీ మోహన్,కార్యదర్శి లక్కినేని నరేంద్ర ,ఈసీ సభ్యులు గోళ్ల భవాని కృష్ణ యాదవ్,నల్లపు ఉదయ్ న్యాయమూర్తిని కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి,ఆయన సేవలను కొనియాడారు.దమ్మపేట కోర్టు స్థాపనలో న్యాయమూర్తి కీలక పాత్రను గుర్తుచేసుకుంటూ, జిల్లా ప్రజలకు న్యాయం అందించడంలో చేసిన విశేష సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.ఆయన భవిష్యత్తు కార్యక్రమాలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 15 వ ఆర్థిక సంఘం నిధులపై అవగాహన సదస్సు

**నేరేడుచర్ల (జనంసాక్షి)**
15 వ ఆర్థిక సంఘం నిధుల పై సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు మండల పరిషత్ కార్యాలయంలో ఒక్కరోజుఅవగహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి మాట్లాడుతూ,15 వ ఆర్థిక సంఘం నిధులను గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ బిల్లుల చెల్లింపు వంటి అవసరాలకు మాత్రమే ఉపయోగించాలి. ఇతర అవసరాలకు ఈ నిధులను మళ్లించకూడదు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి, ఇరుగంటి నాగరాజు,సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



### అంకిత భావంతో ఉత్తమ సేవలందించిన వారు

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు

### చిన్ననాటి బాల్యమిత్రులు రిటైర్డ్ ఉద్యోగులకు ఘన సన్మానం



**కల్లూరు ఏప్రిల్ 15(జనంసాక్షి)**
ప్రతి ఉద్యోగి ఉత్తమ క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ అంకిత భావంతో పారదర్శకంగా నిజాయితీగా, సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించినట్లయితే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య హౌసింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ బొగ్గుల వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. తమ చిన్ననాటి స్నేహితులు, క్లాస్మేట్స్ కారేపల్లి ఎస్ఐ కోడె త్రాసు, దమ్మపేట ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని బీట్ ఆఫీసర్ కె వెంకటేశ్వరరావు లు ఇటీవల రిటైర్మెంట్ అయ్యారు. తమ తోటి చిన్ననాటి మిత్రులను సన్మానించి చదువుకున్న రోజుల్లోనే జ్ఞాపకాలను నెమరు వేసుకునేందుకు బుధవారం కల్లూరు పట్టణానికి చెందినసయ్యద్ అమిరుద్దీన్ స్వగృహంలో ఆత్మీయ సమ్మేళనం అభినందన సన్మాన కార్యక్రమం వెలమర్తి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యమిత్రులు రిటైర్డ్ ఉద్యోగులు కోడెత్రాసు, వెంకటేశ్వర్లు లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. పలువురుచిన్ననాటి మిత్రులు మాట్లాడుతూ మాతో పాటు కల్లూరు లోని యుపిఎస్ పాఠశాల నుండి స్థానిక ప్రభుత్వజూనియర్ కాలేజ్ లో ఇంటర్ వరకు క్రమ శిక్షణ తో విద్యాను అభ్యసించి పోలీస్ శాఖ లో,అటవీ శాఖ లో వారికి అప్పగించిన విధులను అంకిత భావం తో నైతిక విలువలకు కట్టుబడి నిజాయితీగా బాధ్యతలు నిర్వహించి మార్చి31 న ఉద్యోగ విరమణ చేయటం జరిగిందని తెలిపారు. చిన్ననాటి స్నేహితులు అంతా కలిసి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని రిటైర్డ్ అయిన తమ మిత్రులను సన్మానించుకొని విద్యను అభ్యసించిన టైంలో ని తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకుని సంతోషంగా గడపటం సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలోబాల్య మిత్రులు, సంఘం వెంకట పుల్లయ్య, బొగ్గుల వెంకటరామిరెడ్డి, మాదిరాజు అన్నం రాజు,శ్రీనివాస్ రావు, షేక్ఉస్మాన్ బేగ్,సుబ్బారావు, సయ్యద్ అమిరుద్దీన్, చుండూరి,నాగేంద్ర బాబు, కనకా చారి, చందూ ,సుందర్ రావు,ప్రభాకర్, శంకర్రావు ఎస్ ఎం ఖాద్రీ , మోహన్, జయరాం, పలువురు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి- సిపిఐ నాయకులు




సంస్థాన్ నారాయణపురం. ఏప్రిల్ 15. (జనం సాక్షి): నారాయణపురం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మరియు ఐకెపి సెంటర్ల ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించి రైతుల దగ్గర నుంచి వడ్లను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగొని గాలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ రైతు సంఘం నాయకులతో కలిసి నారాయణపురం మండల కేంద్రంలోని జనగాం రోడ్డులో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అక్కడ పోసిన ధాన్యం రాశులను పరిశీలించి రైతులతో మాట్లాడగా గత పది రోజుల నుండి ఇక్కడ ధాన్యం పోసి రోజు ఆరబోసి మరియు సాయంత్రం వేళలో కప్పి ఇండ్లకు వెళు_న్నామని వర్షం వస్తే వడ్ల మీద కప్పడానికి టార్పాలిన్ సౌకర్యం సరిగ్గా లేవు అని అన్నారు.అదేవిధంగా అక్కడ ప్రాథమిక అవసరాలైన మంచినీటి సౌకర్యం టెంటు మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటుచేసి రైతులకు ఉచితంగా అందివ్వాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.ఒకపక్క ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్తున్నా క్రింది స్థాయిలో అధికారుల నిర్లక్ష్యం మూలంగా సరిగ్గా అమలు కావడం లేదని ఆయన అన్నారు వర్షం వస్తే వడ్లపై కప్పడానికి టార్పాలిన్, సుతిల్ దారాన్ని ప్రభుత్వమే ఉచితంగా రైతులకు అందివ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అధికారులు రెండు రోజుల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్,సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు, చిలువేరు అంజయ్య,కలకొండ సంజీవ, రైతు సంఘం రాష్ట్ర నాయకులు, తోకల రాంరెడ్డి,పల్లె మల్లారెడ్డి, భీమనపల్లి గాలయ్య, ఎర్రోళ్ల లింగయ్య,సింగపంగ రమేష్, పబ్బు మారయ్య,కొప్పు ఎల్లయ్య,చిలువేరు పెంటయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు .

# వేతన ఒప్పందం జాప్యంపై కార్మిక శాఖ కమిషనర్ కు వినతి

**○ టి ఎన్ టి యు సి అబద్ధపు ప్రచారాలు చేస్తోంది ○ ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి**



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 15 (జనంసాక్షి) :** 14వ వేతన ఒప్పందంలో జరుగుతున్న జాప్యం, పత్రమలోని ఆందోళనకర పరిస్థితు లను, యాజమాన్యం వారి నిర్లక్ష్య ధోరణిని వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ స్పెషల్ కమిషనర్ పమేలా సత్పతి కి ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి వినతి పత్రం అందజేశారు. కాగా వారు జోక్యం చేసుకొని కార్మికులకు ఆమోద్యయోగ్యమైన వేతన ఒప్పం దాన్ని పూర్తి చేయాలని ఐఎన్టియుసి మిత్ర పక్షాలు కోరారు. ఈ సందర్భంగా యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ 13వ వేతన ఒప్పందం లోని సమస్యలను గాలికొదిలేసి, ఇప్పుడు 14వ వేతన ఒప్పంద వేళ టిఎన్టియుసి నాయకత్వం మళ్ళీ అబద్ధపు ప్రచా రాలతో మన ముందుకు వస్తోందని, ఎన్నికల్లో గెలవడానికి 22 వేలు సాధిస్తామని ప్రగల్భాలు పలికి, సమయం వచ్చేసరికి కేవలం 9 వేలు అని చెప్పడం వారి చేతగానితనమని, ఇప్పుడు యాజమాన్యం ఒప్పుకోవడం లేదని, నష్టాల్లో ఉందని కుంటిసాకులు చెబుతూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారు.ఇంత జరుగుతున్నా యాజమాన్యం కళ్ళు మూసుకుని కూర్చోవడమే కాకుండా, వీరికి వత్తాసు పలుకుతూ 18 నెలల క్రితం టి ఎన్ టి యు సి నీ గెలిపించటానికి దొంగ జాబ్ నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పటికీ పూర్తి చేయకుండా బదిలీ, కాంట్రాక్ట్ కార్మికులను నట్టేట ముంచుతోంది. మన కాంట్రాక్ట్ సోదరులు ఇప్పటికే సమ్మె నోటీసులు ఇచ్చి యుద్ధానికి సిద్ధమయ్యారని పేర్కొన్నారు.ఈ అరాచకాలను ఇక భరించేది లేదు! ఈ రోజే రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్' ను కలిసి, యాజమాన్యం, ఆర్ యు నాయకుల కుమ్మక్కు రాజకీయాలను బట్టబయలు చేస్తూ ఫిర్యాదు చేశామన్నారు. వారిని గట్టిగా మందలించి, కార్మికులందరికీ తక్షణమే న్యాయం చేయాలని వారికి సమగ్రంగా వివరించినట్లు తెలిపారు. వెంటనే స్పందించిన వారు త్వరలోనే యాజమాన్యంతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నట్లు తెలియజేశారు. కార్మికులందరికీ న్యాయం జరిగే వరకు ఐ ఎన్ టి యు సి పోరాటం ఆగదని, మోసపూరిత నాయకులను తరిమి కొట్టి, మన హక్కులను సాధించుకునేందుకు కార్మికులు ఏకం కావాలని వారు పిలుపునిచ్చారు.




### అంగన్వాడి కేంద్రాలను

# బలోపేతం చేయాలి

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయాలని హుజూర్ నగర్ సూపర్వైజర్ ఎస్ సోమమ్మ అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని 13, 14 వ అంగన్వాడి సెంటర్ పరిధిలో పోషణ పక్షం సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్ సోమమ్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి నెలలో పోషణ పక్షం జరుపుకుంటామని, ఇప్పుడు మనం జరుపుకునేది ఎనిమిదవ పోషణ పక్షం అని, ఈ కార్యక్రమంలో మెదడు అభివృద్ధికి ప్రారంభ ప్రేరణ 0 నుండి 3 సంవత్సరాల పిల్లలకు ఎలా ప్రేరణ కలిగించాలి, వారి కదలికలు అబ్జర్వ్ చేయడం గురించి వివరించారు. తల్లులకు ప్రతిరోజు పిల్లలను అబ్జర్వ్ చేసి ఏమైనా లోపాలు ఉంటే వెంటనే డాక్టర్ ను సంప్రదించి లోపాలను సరి చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మాలతి, బీబమ్మ, హెల్పర్స్, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# మట్టి రోడ్లు అన్నీ సిసి రోడ్లుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం : డా.కోట రాంబాబు

**మధిర, ఏప్రిల్ 25 (జనంసాక్షి) :**









గ్రామాల్లో మట్టి రోడ్లు గా ఉన్న అంతర్గత రహదారులను సిసి రోడ్లుగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా. కోట రాంబాబు అన్నారు. మండలంలోని మాటూరు గ్రామంలో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డుకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు ఎంపీ కోటా నుండి సిసి రోడ్ల కు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మట్టి రోడ్లు అన్నీ సీసీ రోడ్లను చెయ్యడమే ప్రభుత్వ లక్ష్యం అని వారు అన్నారు. అదేవిధంగా మధిర నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ అమరవాది సత్యనారాయణ రెడ్డి, కపిలవాయి సత్యనారాయణ రాజు, మాజీ ఎంపీపీ ఎర్రగుంట లక్ష్మీ రమేష్, గ్రామ సర్పంచ్ రాయబారపు పుల్లారావు, మేడిశెట్టి ఎర్ర నాగేశ్వరావు, రాయబారపు పుల్లయ్య, కాశీ కోటేశ్వరరావు, అక్కినపల్లి నాగేశ్వరరావు, సోమ రవికాంత్, గ్రామ వార్డు సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా కాసాని పవన్

- విక్టరీ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అవార్డ్స్ వేడుక
- పవన్ ను అభినందించిన పలువురు గ్రామస్తులు

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 15 (జనంసాక్షి):**

ఖమ్మం జిల్లా, ఎదులాపురం మున్సిపాలిటీ ముత్తగూడెం గ్రామానికి చెందిన కాసాని పవన్ కుమార్ రాష్ట్రస్థాయి ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంపికై అవార్డు అందుకున్నారు. ఏప్రిల్ 14 న హైదరాబాదులో జరిగిన విక్టరీ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుల అవార్డ్స్ ప్రధానోత్సవం 2025?26 ఘనంగా జరిగింది. కాసాని పవన్ కుమార్ ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డు అందుకున్నారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని ప్రముఖ ఇంటర్నేషనల్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ, ఈ అవార్డు పొందడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వ్యాయామ ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తున్న విక్టరీ స్పోర్ట్స్ క్లబ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విక్టరీ స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపకులు కిరణ్ కుమార్ కి, తెలంగాణ రూప్ స్కిప్పింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీధర్ పటేల్ కి కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల పలువురు గ్రామ ప్రజలు పలువురు పవన్ కుమార్ ను అభినందించారు.

# దళిత హక్కుల పోరాట సమితి మహాసభలను జయప్రదం చేయండి

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 15 (జనంసాక్షి)**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :– దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర రెండో మహాసభలను జయప్రదం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పేరాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు బూర్గంపహాడ్ మండలం సారపాక సిపిఐ ఆఫీసులో కార్యవర్గ సమావేశం బర్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పేరాల శ్రీనివాసరావు, సిపిఐ బూర్గంపహాడ్ మండల కార్యదర్శి సభక నాగేశ్వరరావు హాజరై వారు మాట్లాడుతూ ఏప్రిల్ 17 18 తేదీల్లో వరంగల్ లో జరుగు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర రెండో మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. డి హెచ్ పి ఎస్ రాష్ట్ర రెండో మహాసభల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ తరతరాలుగా అణిచివేత అంటరానితనం వివక్ష దోపిడి పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన అశేష శ్రామిక కుల అభ్యున్నతి లక్ష్యంగా ఆవిర్భ వించింది దళిత హక్కుల పోరాట సమితని అన్నారు. సమాజంలో తరతరా లుగా అంటరానితనం అనేక అవమానవీయ దురాచారానికి అత్యంత దారుణంగా బలైపోతున్న దళితులను సామాజిక ఆర్థిక రాజకీయ ఆధిపత్యాన్ని ప్రశ్నించి అణిచివేత లను ఎదిరించి సమాన త్వాన్ని సాధించేం దుకు సంఘటితంగా చైతన్యవంతం చేసే ప్రధాన లక్ష్యంతో ముందుకు వెళుతున్నది దళిత హక్కుల పోరాట సమితి అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధారపు సుబ్బారెడ్డి, శంకర్ రెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పాండవుల బిక్షం, ముదిగొండ బాలకృష్ణ, కరుటూరు రాము, తోకల శీను తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన

**మధిర, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మధిర రూరల్ మండలం దెందుకూరు గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా ఖమ్మం డీసీఆర్బి ఏసిపి సైదయ్య పాల్గొని అరైవ్ ఆలైవ్గ్రాంలో లో భాగంగా రోడ్ భద్రత పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పాటించల్సిన నియమ నిబంధనలు గురించి గ్రామ ప్రజలకు, యువత కు సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ సిఐ డి.మధు, మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి,ఇతర అధికారులు గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు, పి హెచ్ సి వైద్యాధికారి పృథ్వి నాయక్ గ్రామ పెద్దలు, ప్రజలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ 2026లో ప్రజలు భాగస్వాములు కావాలి

**సూర్యాపేట (జనంసాక్షి) :**



కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ 2026లో సూర్యాపేట పట్టణ ప్రజలు భాగ స్వాములై సూర్యాపేట పట్టణాన్ని మరో సారి జాతీయ స్థాయిలో గుర్తిం పును పొందేందుకు సహకరించాలని మున్సి పల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. బుధవారం పట్టణం లోని సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ పై వాకర్స్ తో ఏర్పాటు చేసిన స్వక్ష సర్వేక్షన్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు తమ ఇండ్లలోని తడి,పొడి, హానికరమైన చెత్తను వేరు చేసి ఇవ్వాల న్నారు. మురికి కాలువలలో చెత్త చెదారం వేయవద్దని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ సీహెచ్.హన్మంత రెడ్డి మాట్లాడుతూ 2026లో సూర్యాపేట ను జాతీయ స్థాయిలో ముందు ఉంచేందుకు ప్రజలు సహకారం, సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమములో వైస్ ఛైర్మెన్ ఎండీ.షఫీ ఉల్లా, కౌన్సిలర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, గుణగంటి హేమ సతీష్,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,డిఈ సత్యారావు, జూనియర్ అసిస్టెంట్ ఎండీ.గౌసుద్దిన్, ఎస్ఎస్ఆర్.ప్రసాద్, టీఎంసీ శ్వేత, టెక్నీకల్ పర్సన్ రంజిత్ కుమార్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు మజ్జిగప్యాకెట్లు, టవళ్లు పంపిణీ..

**మణుగూరు, ఏప్రిల్ 15 (జనంసాక్షి):**



రోజు రోజుకు పెరుగుతున్న ఎండ వేడికి ఎంత నీరు తాగిన దాహం తీరటం లేదని మజ్జిక పంపిణీ చేస్తున్నట్లు ఎస్ఎంఎస్ పీఓ భాస్కర్ అన్నారు. బుధవారం సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని ఎస్ఎంఎస్ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు, టవళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వేసవి కాలంలో పైన ఎండ కింద వేడిమికి కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొకుండా వారికి రక్షణ కల్పించే విధంగా ఎండ తీవ్రత వల్ల వచ్చే డీహైడ్రేషన్ ను తగ్గించుకునేందుకు మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, టవళ్లు శ్రీ సాయి కన్స్ట్రక్షన్స్ జాబ్ వర్క్స్ కాంట్రాక్టర్లు శ్రీనివాస్, రాజ మనోహర్ ఆధ్వర్యంలో అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సాంబశివరాజు, హరీశ్ ప్లాంట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పంట మార్పిడిలో భాగంగా కూరగాయలు సాగు చేయాలి



**సూర్యాపేట (జనంసాక్షి):**
పంట మార్పిడిలో భాగంగా రైతులు కూరగాయల పంటలను సాగు చేస్తే అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి తీగల నాగయ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో కూరగాయలు సాగుపై ఉద్యాన వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్, పండ్లు, కూరగాయలు, మునగ, పూలు, మల్బరీ, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న వాటిని సాగు చేసేందుకు గాను పలువురిని ఎంపిక చేసి ఇటీవల కొండా లక్ష్మ ణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో రాష్ట్ర స్థాయిలో శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఉద్యాన వలంటీర్లు కూరగాయలు, ఆయిల్ పామ్, మునగ, మల్బరీ తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగులో తోటి రైతులకు స్వచ్ఛందంగా సహాయ సహకారాలు అందిస్తారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు సద్వినియోగం చేసుకొని కూరగాయల సాగును ఎక్కవ విస్తరణంలో చేయాలన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త సిహెచ్. నరేష్ గౌడ్ మాట్లాడుతూ తక్కువ మోతాదులో ఎరువులు, పురుగు మందులు వాడాలని అన్నారు. రైతులు నీటి, భూసార పరీక్షలు చేయించుకోవాలని, ప్రకృతి సేద్యం అవలంభించాలని సూచించారు. అనంతరం రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉద్యాన అధికారులు కె.స్వాతి, అనిత, ప్రదీప్తి, ప్రమిత , ఉద్యాన విస్తరణ అధికారులు, రంగు ముత్యంరాజు, సుధాకర్ రెడ్డి, అనిల్, లింగారెడ్డి, ఇస్మాయిల్, రాము, ప్రభాకర్, రైతులు సౌనయ్య, శ్రీరాములు, హుస్సేన్, బాబురావు, అప్పిరెడ్డి, మల్లయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## అగ్నిమాపక సిబ్బందికి
# ఘన సన్మానం అవగాహన కార్యక్రమం

**హాలియా, ఏప్రిల్ 15 జనంసాక్షి:**
హాలియా పట్టణంలో గ్రేటర్ వాసవి సంఘం, వాసవి మహిళా సంఘం ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది సేవలను గుర్తిస్తూ వారికి శాలువాలతో ఘనంగా సన్మానం నిర్వహించారు. అనంతరం వారికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్ర అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1944 సంవత్సరంలో ముంబై ఓడరేవులో జరిగిన ప్రమాదంలో 66 మంది అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన ఘటనకు స్మారకంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుంచి ఒక వారం పాటు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్న చిన్న అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు కార్బన్ డయాక్సైడ్ వాడి వాటిని నియంత్రించవచ్చని సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వాసవి సంఘం అధ్యక్షుడు కేస శేఖర్, ఖజాంచీ చిట్టిపోలు సురేందర్, నీల మనోహర్, పాంపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మహిళా సంఘం అధ్యక్షురాలు పాంపాటి నిర్మలాదేవి, కార్యదర్శి నీలా ఉషారాణి, ఖజాంచీ నీలా పద్మ, బాపనపల్లి పద్మ, ఆర్ఎస్ కుక్కడపు ఝాన్సీ లక్ష్మి కూడా హాజరయ్యారు. అదేవిధంగా ప్రాంతాధ్యక్షుడు గట్టు వెంకటేశ్వర్లు, విభాగాధ్యక్షుడు గందే మహేష్, అంతర్జాతీయ వాసవి సంఘం ఐపీసీ కొండూరు శోభన్ బాబు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ భవన నిర్మాణమే ప్రధాన అజెండాగా పని చేస్తాం

**సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం సంపూర్ణం**

**పూర్తి కార్యవర్గాన్ని ప్రకటించిన పేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వజ్జె వీరయ్యయాదవ్**

**సూర్యాపేట(జనంసాక్షి):**
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు సరైన ప్రెస్ క్లబ్ భవనం లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణమే ప్రధాన అజెండాగా సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ పని చేస్తుందని సూర్యాపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వజ్జ వీరయ్య యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఆయా జర్నలిస్టు సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో సూర్యాపేట ప్రెస్ క్లబ్ పూర్తి స్థాయి నూతన కమిటీని ఎన్నిక చేసి మాట్లాడారు. యూనియన్లకు అతీతంగా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం నూతన కమిటీ వేసుకునేందుకు ముందుకు వచ్చిన జర్నలిస్టులందరికి అభినందనలు తెలిపారు. సూర్యాపేట ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయింపు జరిగినప్పటికి భవన నిర్మాణం చేసుకోలేకపోవడం బాధకరమన్నారు. తద్వారా జర్నలిస్టులకు సరైన గుర్తింపు లేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రస్తుతం ఏర్పడిన ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అందరిని కలుపుకొని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి పాటుపడుతుందన్నారు. ప్రతి జర్నలిస్టు నూతన కార్యవర్గానికి సహకరించి జర్నలిస్టులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారంతో పాటు నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతన కార్యవర్గ గౌరవాధ్యక్షులుగా చలసాని శ్రీనివాసరావు, నాయిని శ్రీనివాస రావు, అధ్యక్షులుగా వజ్జె వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా ఐతగాని రాంబాబు, కోశాధికారిగా తల్లాడ చందన్, గౌరవ సలహాదారులుగా మిక్కిలినేని శ్రీనివాసరావు, షేక్ జహంగీర్, గుండా శ్రీనివాస్ గుప్తా, తోట నర్సయ్య, వర్దేల్లి అరుణ కృష్ణ,బంటు కృష్ణ, చల్లా చంద్రశేఖర్, రాపర్తి మహేష్, ప్రచార కార్యదర్శిగా ఉటూకూరి రవిందర్, ఉపాధ్యక్షులుగా సుంకరబోయిన వెంకటయ్య, పెద్దింటి శ్యాంసుందర్ రెడ్డి, చౌగాని నరేందర్, మదూరి బ్రహ్మాచారి, దేవరగట్ల సతీష్, పులుసు నాగరాజు, గుడిపూడి రామకృష్ణ, ఉయ్యాల నర్సయ్య, ఖలీల్, మామిడి శ్రవణ్, బొడ్డు నాగరాజు,వేల్పుల ప్రవీణ్, సహాయ కార్యదర్శులుగా కందుకూరి యాదగిరి, అమరగాని నాగేందర్, మాదగాని వేణు, కందుల నాగరాజు,ఎరుకల సైదులు, బుక్క ఉపేందర్, పెనుగొండ మల్లిఖార్జున్, మామిడి శంకర్, పడిసిరి వెంకట్, దుర్గం బాలు, సంయుక్త కార్యదర్శులుగా బచ్చు పురుషోత్తం, షేక్ రషీద్, మాధవ్, కొండ్లి కృష్ణయ్య, పుట్ట రాంబాబు, బచ్చలకూరి వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా లింగాల సాయి,కంచర్ల సురేందర్, జంపాల ఉపేందర్, దుస్య చంద్రశేఖర్, గిరిష్ కుమార్ ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు బొజ్జ ఎడ్వర్డ్, గునగంటి సురేష్, బుక్క రాంబాబు, ఉట్కూరి రవీందర్, జర్నలిస్టు సంఘాల నాయకులు మిక్కిలినేని శ్రీనివాసరావు, నాయిని శ్రీనివాసరావు, కందుకూరి యాదగిరి, జర్నలిస్టులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 15 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని 107 సర్వే నెంబర్ లో రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం బుధవారం నల్గొండ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ ప్రభుత్వ భూమిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా నిర్మించనున్న పోలీస్ స్టేషన్ నిర్మాణానికి స్థల విస్తీర్ణం, రహదారుల అనుసంధానం, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేసి పూర్తి చేయాలని స్థానిక అధికారులకు ఆదేశించారు. కొండమల్లేపల్లి మండలం ఏర్పాటు నుంచి ప్రస్తుతం వరకు అరకొర వసతుల మధ్య అద్దె భవనంలోనే కొనసాగుతోంది. నూతనంగా నిర్మించనున్న పోలీస్ స్టేషన్ నిర్మాణానికి 107 సర్వే నెంబర్ భూమి అనువైందని అధికారులు గుర్తించారు. వారివెంట ఆర్డిఓ రమణా రెడ్డి, తహసిల్దార్ నరేందర్, ఆర్డిఓ సిసి హరీష్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల ఇంటి కల సాకారం

**మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీవాణికి కౌన్సిలర్ అమర్‌నాథ్ కృతజ్ఞతలు**

**భువనగిరి, ఏప్రిల్ 15 (జనంసాక్షి)**



భువనగిరి పట్టణ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ తంగెలపల్లి శ్రీవాణి రవికుమార్‌కు 18వ వార్డు కౌన్సిలర్ పాశం అమర్‌నాథ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న చైర్‌పర్సన్‌కు ప్రజల తరఫున హృదయపూర్వక స్వాగతం పలికారు. ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఒక పెద్ద కల అని, ఆ కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా అనేక మంది పేద ప్రజలకు సొంత ఇల్లు లభించడం ఆనందదాయకమని అన్నారు. ఇలాంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తూ, ప్రజల సేవలో ముందుండి పనిచేస్తున్న చైర్‌పర్సన్ శ్రీవాణికి మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

## చండూరు మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక

**చండూరు, ఏప్రిల్ 15 (జనంసాక్షి)**



చండూరు మున్సిపాలిటీలో బుధవారం కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో మున్సిపల్ శాఖ పై ప్రత్యేక అవగాహన ఉన్న వ్యక్తులతో పాటు మైనారిటీ వర్గాల నుంచి ప్రతినిధులను ఎన్నుకున్నారు. మున్సిపల్ నిబంధనల ప్రకారం, వేర్వేరు విభాగాల నుంచి మొత్తం నలుగురు సభ్యులు కో-ఆప్షన్ పద్ధతిలో ఎన్నికయ్యారు. మున్సిపల్ అనుభవజ్ఞుల కోటాలో మొగుదాల సత్తమ్మ, కల్లెట్ల చంద్రకళ వీరిద్దరూ మున్సిపల్ పాలనపై ప్రత్యేక అవగాహన,అనుభవం కలిగిన వారు. మైనారిటీ ప్రతినిధుల కోటాలో షేక్ ఖలీల్, మహమ్మద్ సలీమా,ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియ అంతా మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా, ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడింది. ఎన్నికైన సభ్యుల పేర్లను అధికారులు అధికారికంగా ప్రకటించగానే సభలో హర్షధ్వానాలు మిన్నంటాయి. కొత్తగా ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులకు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ అభివృద్ధిలో నూతన సభ్యులు తమ అనుభవాన్ని జోడించి, కౌన్సిల్‌కు అండగా నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్‌పర్సన్ భూతరాజు దశరథ, మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం పాల్గొన్నారు. వీరితో పాటు కౌన్సిల్ సభ్యులు బుషిపాక వాసు, జెల్ల ధనమ్మ, కోడి సుష్మ, కలిమికొండ పారిజాత, కటకం రమేష్ తదితరులు హాజరై ఎన్నికైన సభ్యులను సన్మానించారు.

## యువత చదువుతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**○ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ ○ఉద్యోగంతో పాటు ఉచిత డిగ్రీ**

**○చౌటుప్పల్‌లో నేడు ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా**

**చౌటుప్పల్, ఏప్రిల్ 15 (జనం సాక్షి):** యువత చదువుతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు. యువత ఉన్నత చదువులకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో ప్రముఖ ఫార్మా ఎంఎస్ఎన్ భాగస్వామ్యంతో నేడు చౌటుప్పల్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం అయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ జాబ్ మేళా కేవలం ఉద్యోగానికి మాత్రమే పరిమితం కాకుండా, ఎంపికైన అభ్యర్థులకు ఒక గొప్ప విద్యావకాశాన్ని కల్పిస్తామని తెలిపారు. ఎంపికైన వారికి ఉద్యోగ బాధ్యతలతో పాటు, దేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయం ద్వారా బి.ఎస్సీ కెమిస్ట్రీ చదివేందుకు అయ్యే పూర్తి ఖర్చును ఫౌండేషన్,సంస్థ భరిస్తుందన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు నేడు 10:00 గంటల నుండి తంగడపల్లి రోడ్ లోని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఇంటర్వ్యూ ఉంటుందని తెలిపారు. హాజరయ్యే అభ్యర్థులు తమ వెంట 5 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు. ఆసక్తి గల వారు నేరుగా వేదిక వద్దకు చేరుకోవచ్చు లేదా పోస్టర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ముందస్తుగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం **9634443338** సంప్రదించాలని తెలిపారు.

## అరైవ్ అలైవ్'పై వాహనదారులకు అవగాహన



**పెన్ పహాడ్ ఏప్రిల్ 15 (జనంసాక్షి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం పెన్‌పహాడ్ మండల పరిధిలోని సింగర్ రెడ్డిపాలెం గ్రామ సమీపంలో సూర్యాపేటకు వెళ్లే ప్రవేట్ పాఠశాల బస్సులపై ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్ ) నిర్వహించారు ఈ సందర్భంగా సూర్యాపేట రవాణా శాఖ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సంపత్ కుమార్, విక్రమ్ విద్యార్థులకు, డ్రైవర్లకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు అనంతరం వారు మాట్లాడుతూ బస్సుల ఫిట్‌నెస్ పాఠశాల బస్సుల కండిషన్, బ్రేకులు, టైర్లు, అత్యవసర ద్వారాలు (ఎమర్జెన్సీ ఎక్సయిట్స్ ) సరిగ్గా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోవాలని డ్రైవర్లకు సూచించారు.సురక్షిత ప్రయాణంపై విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు.రోడ్డు దాటడంపై రోడ్డును సురక్షితంగా ఎలా దాటాలనే అంశంపై పిల్లలకు ప్రాక్టికల్‌గా అవగాహన కల్పించారు18 ఏళ్ల లోపు పిల్లలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, దానివల్ల జరిగే ప్రమాదాల గురించి హెచ్చరించారు విద్యార్థుల భద్రత దృష్ట్యా రవాణా శాఖ చేపట్టిన ఈ 'అరైవ్ అలైవ్' ప్రోగ్రాం ఎంతో ప్రశంసనీయం. నిబంధనలు అతిక్రమించే పాఠశాల యాజమాన్యాలపై, ఫిట్‌నెస్ లేని బస్సులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు... ఈ కార్యక్రమంలోవాహనదారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులపల్లిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సభ

**మాడుగులపల్లి, ఏప్రిల్ 15( జన్మ సాక్షి ):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల ప్రణాళిక) అమలులో భాగంగా, ఈ నెల 16వ తేదీన మాడుగులపల్లి మండల కేంద్రంలో మండల స్థాయి సభ నిర్వహించనున్నట్లు ఇంచార్జ్ ఎంపీడీఓ సంగీత ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ సూచనలు, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సభను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 16-04-2026న (గురువారం) ఉదయం 11:00 గంటలకు స్థానిక MRC మండల వనరుల కేంద్రం భవనంలో ఈ సమావేశం జరుగుతుందని వెల్లడించారు ప్రభుత్వం మార్చి 6 నుండి జూన్ 12 వరకు ప్రకటించిన ప్రత్యేక షెడ్యూల్ ప్రకారం మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రణాళికా బద్ధమైన పురోగతిపై ఈ సభలో సుదీర్ఘంగా చర్చించనున్నారుమండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ సభకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.





## దొండపాడులో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

**చింతలపాలెం(జనంసాక్షి)**
మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో అంబేద్కర్ స్ఫూర్తి యూత్ సభ్యుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. దొండపాడు సెంటర్లో,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు స్ఫూర్తి యూత్ అధ్యక్షుడు నన్నెపంగు శేఖర్, ఉపాధ్యక్షుడు రేపాల బాబురావు ఆధ్వర్యంలో విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొండపాడు గ్రామ సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య,ఉప సర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండా వీరారెడ్డి,గోపిరెడ్డి పుల్లారె డ్డి,వలపట్ల చిన్నబాయి ,గ్రామ కార్యదర్శి సైదులు వార్డు మెంబర్లు బత్తుల జోజప్ప,ఎస్ విజయ రాణి,తోట గోపాల్ రావు,నాగ శేఖర్ మరియు ఐఎన్టియుసి అధ్యక్షులు సిహెచ్ రవీందర్,మాజీ ఎంపీటీసీ నన్నేపంగు సత్యం,సోషల్ మీడియా కన్వీనర్ దొంగల కార్తిక్ యాదవ్,గుజ్జుల యర్రారెడ్డి,చెన్నకేశి రామారావు ,నన్నె పంగు సత్యం మరియు అంబేద్కర్ స్ఫూర్తి యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెర్యాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

### వేసవిలో పాడి పశువుల రక్షణే ధ్యేయం

**మోటకొండూరు, ఎప్రిల్ 15 (జనంసాక్షి):-**
పశువుల ప్రాణాలకు ముప్పుగా పరిణమించే గాలికుంటు వ్యాధి నిర్మూలనలో భాగంగా, బుధవారం మండల పరిది లోని తెర్యాల గ్రామంలో పశువులకు ఉచితంగా టీకాలు వేశారు. గ్రామీణ పశువైద్యులు ఈ మహేందర్ , ఎల్. ఎస్.ఏ అనిత నేతృత్వంలోఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేందర్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల వల్ల పశువులకు సోకే గాలికుంటు వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీకాంత్ గ్రామ ఉప సర్పంచ్ బాజ మోహన్ వార్డు సభ్యులు రేగు రజిత-శ్రీహరి రైతులు మంత్రి సతీష్ (జేసీబీ), బొంగు నరేష్, బొంగు భాస్కర్, బండ పరుశరములు, బండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళలకు 50% సబ్ కోటా కేటాయించాలి

### చీకూరి లీలాతి గౌడ్



**హుజూర్ నగర్, (జనంసాక్షి):**
మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు జనాభా ప్రాతిపదికగా 50 శాతం సబ్ కోటా కేటాయించాలని బీసీ మహిళా నాయకురాలు, ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి డిమాండ్ చేశారు. బుధవారం విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో ఆమె మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బీసీ మహిళలకు మద్దతుగా నిలవాలని కోరారు. అప్పుడే బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. బీసీ మహిళలు నారిశక్తిగా గళం విప్పి తమ హక్కుల కోసం పోరాడాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. ఇప్పుడే స్పందించకపోతే మహిళా రిజర్వేషన్లలో అగ్రవర్ణాల మహిళలకే అధిక ప్రాధాన్యం దక్కే ప్రమాదం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి బీసీ గళం పార్లమెంట్‌కు చేరాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా "ఒక పోరాటం" స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలిగా తాను బీసీ మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తానని చీకూరి లీలావతి స్పష్టం చేశారు.

# ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన ఉచిత విద్య

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలకు కృషి

### సూర్యాపేట దశ దిశ మార్చడమే లక్ష్యం

**సూర్యాపేట (జనంసాక్షి):**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థు లకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవసర మైన మౌలిక వసతుల కల్పనపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భాను నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ యాదయ్యతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాల కల్పనకు చర్యలు కృషి చేస్తానని తెలిపారు.తాగునీరు, మూత్ర శాలలు, మరుగుదొడ్లు, గదుల్లో విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, భవనాలు, బెంచీలు, ఇతర ఫర్నీచర్, అవసరమైన జాబితాను సిద్ధం చేసి అందజేయాలని సూచించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే ఉచితంగా నాణ్య మైన ఇంటర్మీడియట్ విద్య అందుతుంద న్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అత్యంత ఆధునికమైన లాబరేటరీలతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడి యట్ ఫలితాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ గ్రూపులలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సన్మా నించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు కొనతం రాజేష్ రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీజన్ కార్మికులకు బీసీ ఉద్యోగ నాయకుల సంఘీభావం

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 15 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని డీఈ కార్యాలయం ముందు బుధవారం టిఈ/ఏఈ / జేఏసీ యాక్షన్ సమక్షంలో దేవరకొండ ఆర్టిజన్ కార్మికుల 8వ రోజు ధర్నా కార్యక్రమానికి బీసీ అసోసియేషన్ నుండి దేవరకొండ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ పెద్దిశెట్టి వసంత్ కుమార్, బిసి దేవరకొండ విద్యుత్ ఉద్యోగుల సంఘం సెక్రటరీ నాతి యాదయ్య గౌడ్, బీసీ దేవరకొండ విద్యుత్ ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాంచనపల్లి సైదులు, బిసి దేవరకొండ విద్యుత్ ఉద్యోగుల సంఘం ట్రెజరర్ పాతనబోయిన నరేష్, దేవరకొండ సబ్ డివిజన్ ప్రెసిడెంట్ సెక్రటరీ పి సైదాచారి, వినోద్ కుమార్, నాంపల్లి సబ్ డివిజన్ ప్రెసిడెంట్ సెక్రటరీ చిట్టిమల్ల వెంకన్న, వరుస శంకర్, చింతపల్లి సెక్షన్ లీడర్ సూరిగి ఆంజనేయులు, గుర్రంపొడ్ సెక్షన్ లీడర్ సాయి, నేరేడుగొమ్ము సెక్షన్ లీడర్ అంబాటి మురళి, డిండి సెక్షన్ లీడర్ కాటన్ పాపయ్య గౌడ్, కెఎంపల్లి సెక్షన్ లీడర్ నవీన్, దేవరకొండ డివిజన్ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు సుంకరమైన యాదన్న, బీసీ కార్మికులు, చందంపేట సెక్షన్ లీడర్ నరహరి గౌడ్, దేవరకొండ సెక్షన్ లీడర్ శివ వివిధ హోదాలో ఉన్న బీసీ కార్మికులందరూ ధర్నాకు తన వంతు సంఘీభావం తెలిపినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. అట్లాగే 1104, 327 యూనియన్ అందరూ అత్యధిక సంఖ్యలో ఈ యొక్క ధర్నా కార్యక్రమం విజయవంతం చేసినందుకు ఆర్టిజన్ కార్మికుల ఆశయం నెరవేరాలని వాళ్లకు ఏపీ రోజులు వర్తించాలని ఆ భగవంతుని మనస్పూర్తిగా కోరుకుంటూ వరకు సంఘీభావం తెలుపుతున్నానని బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం డివిజన్ సెక్రెటరీ నాతీ యాదన్నతెలిపారు.

